గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.ఎం.ఎ.నెంబరు.296/2016

తీర్పు:(తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)

ఐ.ఎ.నెం.978/2015లో ప్రతివాది నెం.14 మరియు దావాలో ప్రతివాది నెం.14 గా ఉన్న ప్రస్తుత అప్పీలుదారును నిరోధించుచూ, ఓ.ఎస్.నెం.494/2014 పెండింగ్ లో ఉండగా ప్రతివాది నెం1-వాది పక్షమున ఇవ్వబడిన నిషేధ ఉత్తర్వు, ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలులో ప్రశ్నించబడినది.

ఈ సి.ఎం.ఏను పరిష్కరించుటకు వివరములను నమోదు చేయవల్సిన అవసరం లేదు.వివిధ రిజిస్ట్రరు చేయబడిన క్రయ దస్తావేజుల క్రింద, ప్రతివాది నెం1తో సహ - యాజమానుల నుండి, వివాదాంశ భూమిని అప్పీలుదారుడు కొనుగోలు చేసినాడని పేర్కొనుట సరిపోవును.ఏదేమైనా, ఒక క్రయ దస్తావేజు అమలు పర్చుటకు మొదటి ప్రతివాది వివాద పరిచెను. ఇతర క్రయ దస్తావేజులను అమలు చేయుటకు అతను బలవంతము చేయబడినని అతని వాదించబడిన కేసు.ఏది ఏమైనప్పటికీ, నేటికీ అన్ని క్రయ పత్రములు అమలులో ఉన్నావనునది వాస్తవము మరియు, షెడ్యూల్ భూమిలో, నిర్మాణం క్రింద కొరకు

తవ్వకము మరియు పునాదులు వేయుట ద్వారా అప్పీలుదారుడు షాపింగ్ మాల్ నిర్మాణము మొదలు పెట్టెను.

కేసులోని వాస్తవములపై, తేది.07-09-2016 విచారణ సందర్భంలో, మిగిలిన నిర్మాణము *కొనసాగకుండా అప్పీలుదారుని* నిరోధించుట వలన, కేసు ప్రయోజనమునకు తీవ్రమైన నష్టము కలుగునని, ప్రాధమికంగా ఈ కోర్టు భావించెను.అందువలన, దావాలో ప్రతివాది నెంబరు.1 గెలిచిన సందర్భములో ఎటువంటి న్యాయమును కోరరాదని ఈ కోర్టు సూచించినది. మరియు అప్పీలు దారుని తరపున అధీకృత వ్యక్తి దాని అమలు కొరకు ఒక ప్రమాణ పత్రమును వేయవలెను.

ఆ ప్రకారంగా, అప్పీలు దారుని డైరక్టర్లలో ఒకరైన మావూరి వెంకటరమణ తండ్రి; ఎం.సత్యనారాయణ, తేది.07-09-2016న ప్రమాణము చేసిన ఒక ప్రమాణ పత్రమును అందులో ఇతర విషయములతోపాటు క్రింది ప్రకారంగా భాద్యత వహించెను :

> "ఓ.ఎస్.నెం.496/2014 గా చెప్పబడిన దావాలో ప్రస్తుత ప్రతివాది నెం.1/ దావాదారుడు, అంతిమంగా గెలిచిన సందర్భంలలో, ప్రస్తుత ప్రతివాది నెం.1/దావాదారుని, హక్కు మరియు వాటాకు సంబంధించినంత వరకు, ప్రతిపాదిత షాపింగ్ మాల్ లో (ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న) భాగమును కోరబోనని, నేను అనగా ప్రస్తుత అప్పీలుదారునిగా, షరతులు లేని భాధ్యత వహించుటకు అందచేయుచున్నాను."

మా అభిప్రాయములో, ప్రమాణ పత్రము-బాధ్యత వహించుట, ప్రతివాది.నెం1/దావాదారుని యొక్క ప్రయోజనమును కాపాడును.ఆ ప్రకారంగా, ప్రమాణ పత్రము-బాధ్యత వహించుట ఫైల్ లో ఉంచబడినవి, అవి ప్రస్తుత ఉత్తర్వులో భాగముగా ఉండును మరియు తేది.31-03-2016 నాటి, ఓ.ఎస్.నెంబరు.496/2014లోని ఐ.ఎ.నెంబరు.978/2015లోని XIII జిల్లా జడ్జి, గాజు వాక ఉత్తర్వును, పైన పేర్కొన్న భాద్యత వహించుటకు లోబడి రద్దు చేయబడినది.

అంశములో ఉన్న విషయము యొక్క ప్రాముఖ్యతను పరిగణించుచూ, దావా కనుక శ్రీఘ్రముగా పరిష్కరించబడినట్లైతే, న్యాయమూర్తి యొక్క ప్రయోజనము ఉండునని మేము భావించుచున్నాము. ఆ ప్రకారంగా ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేది నుండి, ఆరు నెలలో దాటకుండా, వీలైనంత తొందరగా పరిష్కరించవలెనని క్రింది కోర్టుకు ఆదేశించబడినది. ఆ ప్రకారంగా , సి.ఎం.ఎ, పైన చెప్పిన మేరకు అనుకూలంగా పరిష్కరించబడినది. ఫలితంగా, మధ్యంతర ఉపశమనం కొరకు వేసిన సి.ఎం.ఎ.ఎం.పి. నెం.570/2016 ను నిష్ఫలమైనదిగా పరిష్కరించబడినది.

(సి.వి.నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి.)

(జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి)

తేదీ. 9 సెప్టెంబర్, 2016